www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -258 సోమవారం 2 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# తెలంగాణను అప్పుల్లో ముంచారు



- సంక్రాంతి తర్వాత రైతు భరోసా
- రైతు భరోసాపై సీఎం రేవంత్ కీలక ప్రకటన
- ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశాం
- అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తాం
- మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చాం
- ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు

ప్రజావినికిడి,హైదరాబాద్ :

రైతులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త తెలిపారు. రైతు భరోసాను కొనసాగిస్తామని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. మారీచుల మాయ మాటలు రైతులు నమ్మొద్దని చెప్పారు. వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పులమయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. - మిగతా3లో



## ఏడాది గడువు ఇచ్చాం..

# అయినా ఇలా చేస్తే ఎలా

- సీఎం రేవంత్‌పై కిషన్‌రెడ్డి ధ్వజం
- కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ చార్జ్‌షీట్ విడుదల
- వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారు
- ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదు
- కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు

ప్రజావినికిడి,హైదరాబాద్ :

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ ఆదివారం చార్జ్‌షీట్ విడుదల చేసింది. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు.. 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. కాంగ్రెస్ విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని చెప్పారు. - మిగతా3లో

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

- విశాఖలో నిరసనలు ఉద్రిక్తం
- బంగ్లాదేశ్ లో అరాచక పరిస్థితులు
- హిందువులపై దాడులు
- విశాఖ ఏయూ ఇంటర్నేషనల్ హాస్టల్ వద్ద హిందూ సంఘాల నిరసన
- ఆందోళనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు

## లగచర్లలో భూ సేకరణ కోసం

# మరో నోటిఫికేషన్

- లగచర్లలో మల్టిపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ కోసం ప్రభుత్వం స్పీడ్
- ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి
- తాజాగా దుద్యాల మండలంలో మరో 497 ఎకరాల భూసేకరణకు ఆదివారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- ఫార్మా విలేజ్ భూ సేకరణ కోసం గత ఆగస్టులో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వాపస్



ప్రజావినికిడి,హైదరాబాద్ :

లగచర్లలో భూ సేకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. లగచర్లలో మల్టిపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ కోసం ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి సారించింది. లగచర్లలో మొత్తం 497 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం బహిరంగ ప్రకటనను వికారాబాద్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. నిన్న లఘచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లి గ్రామంలో 71.89 ఎకరాల భూ సేకరణకు శనివారం నోటిఫికేషన్ - మిగతా3లో

# అలక వీడని షిండే..

- ఇంతకీ మహారాష్ట్ర సీఎం ఎవరు..?
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి పేరుపై ఉత్కంఠకు తెరపడనుందా?
- మహారాష్ట్ర సీఎం ఎవరనేది ఇప్పట్లో ఖరారు కానప్పటికీ.. బీజేపీ నుంచి సీఎం అవుతారన్నదీ దాదాపు ఖాయంగా కనిపిస్తోంది
- సీఎం అభ్యర్థి ఖరారు కానప్పటికీ ప్రమాణస్వీకార తేదీ, స్థలం ఖరారయ్యాయి.



# బీజేపీ నేతలకు వార్నింగ్!

- కమలం ఎంపీలు, ఎమ్మెల్యేలకు క్లాస్
- ఇంటిని చక్కదిద్దే పనిలో ప్రధాని
- బీజేపీ నేతలిస్తున్న స్టేట్ మెంట్లు గ్లోబల్ ప్రచారంలా ఉన్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్లోనే కాదు, ఆపార్టీ సానుభూతిపరుల్లోనూ జరుగుతుండటం గమనార్హం.
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయం లోపం
- ఆ క్రమంలో కొత్త, పాత నేతల పంచాయితీలతో నేతలతో పాటు క్యాడర్‌లో కూడా గందరగోళం



ప్రజావినికిడి,హైదరాబాద్ :

రాష్ట్ర బీజేపీ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందా? అంటే ఔననే సమాధానం వస్తుంది.. తెలంగాణలో ప్రత్యామ్నాయం తామే, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది మేమే, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ నేతలు ప్రకటనలు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం చేపట్టేది మేమే అంటూ బీజేపీ నేతలిస్తున్న స్టేట్ మెంట్లు గ్లోబల్ ప్రచారంలా ఉన్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్లోనే కాదు, ఆపార్టీ సానుభూతిపరుల్లోనూ జరుగుతుండటం గమనార్హం. - మిగతా3లో



## భారత జనాభా వృద్ధిరేటుపై ఆందోళన

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోంది
- జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం
- సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే ప్రమాదం



## తెలంగాణ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతి
- చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు
- ఎదురు కాల్పుల్లో ఇల్లందు- నర్సంపేట ఏరియా కార్యదర్శి భద్రు సహా కీలక నేతలు మృతి

ములుగు

తెలంగాణలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏటూరు నాగారం మండలం ఏజెన్సీ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతిచెందారు. చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ - మిగతా3లో

## మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ విజేతలకు బహుమతులు అందజేసిన సబితా ఇంద్రారెడ్డి..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కేకేఆర్ గార్డెన్ లో నిర్వహించిన నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న బాల బాలికలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నవల పుస్తకాన్నీ అవిషరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): కురుక్షేత్ర అనుస్మరణాయ అనే తొలి నవలని ఆవిష్కరించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,ఈ సందర్భంగా అరుణ్ కొత్త సుధీర్ రెడ్డి ని కలిసి పుస్తక ప్రతిని అందించారు.
ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి రచయితని అభినందించి, ఆయన కృషిని అభినందించారు.

## వన్నె తరగని ఆర్యవైశ్య నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కి తరలి రండి..







ప్రజావినికిడి,(హైదరాబాద్): దివంగత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి డిసెంబర్ 4,2024 న హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఫెడరేషన్ ఆఫ్ అవొపాస్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు,రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిఎంఆర్ గ్రూప్ చైర్ పర్సన్ గ్రంధి మల్లికార్జున రావు,పలువురు మంత్రులు రాజకీయ నేతలు హాజరవుతున్నారన లకిడికపూల్ లోని క్యాబ్సి భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ కౌటికె విఠల్ తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరై ఆ మహానీయునికి ఘన నివాళులర్పించి,కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నామని తెలిపారు.

## నేడు కోకాకోలా గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్‌కు సిఎం ప్రారంభోత్సవం

**రూ. 1000 కోట్ల వ్యయంతో కోకో కోలా గ్రీన్ ఫీల్ ప్లాంట్**
**ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసే నాటికి 400 మందికి కొత్తగా ఉద్యోగాలు**
**నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**





**ప్రజావినికిడి,హైదరాబాద్** రూ. 1000 కోట్ల వ్యయంతో నిర్మించిన కోకో కోలా గ్రీన్ ఫీల్ ప్లాంటును సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. కోకో కోలా, థమ్స్ అప్ లాంటి శీతల పానీయాలను ఉత్పత్తి చేసే హిందుస్థాన్ బివరేజెస్ సంస్థ సిద్ధిపేట సమీపంలోని బండ తిమ్మాపూర్ ఫుడ్ పార్కులో నిర్మించిన భారీ బాట్లింగ్ యూనిట్ ను సోమవారం మధ్నాహ్నం 12 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. దాదాపు రూ.1,000 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ గ్రీన్ ఫీల్ బాట్లింగ్ ప్లాంట్ ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకుంది. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసే నాటికి 400 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

### ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో పద్మావతి కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవ వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమనికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు హాజరయ్యారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్న క్రమంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేయడంలో భాగంగా ఈ రోజు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గత 11 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికారు అని పేర్కొన్నారు. ముఖ్యంగా గత 17 సంవత్సరాలుగా పెంచని కాస్మోటిక్,డైట్ చార్జీలను పెంచాము అని తెలిపారు.డీఎస్సీ ద్వారా టీచర్ ల భర్తీ,పారదర్శకంగా బదిలీలు లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్,మున్సిపల్ కమిషనర్ వెంకన్న, తహశీల్దార్ పార్థసారధి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,టౌన్ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,పెంటయ్య, ఖదీర్,యాదగిరి యాదవ్, మాదవులు,పురుషోత్తం రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,మున్న,మధు ముదిరాజ్,అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సగినాల రవికుమార్ ను ఘనంగా సన్మానించిన కర్నూల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్..

**ప్రజావినికిడి,(కర్నూలు):**
కర్నూల్ బళ్లారి రోడ్డు లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ యెలిశెట్టి రమేష్ బాబు & బ్రదర్స్ సగినాల రవికుమార్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం సగినాల రవికుమార్ మాట్లాడుతూ,
నా మీద నమ్మకంతో వెంకటేశ్వర స్వామి ఆలయ ఆర్ట్ వర్కు రూపకల్పన నాతో చేయించినందుకు ఆలయ చైర్మన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని నాకు ఇంత ఘనంగా సన్మానం చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు



తెలుపుతున్నానని గతంలో నేను రామోజీ ఫిలింసిటీ లో ఆర్ట్ వర్క్ చేశానని తెలంగాణలో ఆంధ్ర ప్రదేశ్ లో ఆలయాలకు అర్ట్ వరకు చేశానని వందల ఆలయాలకు ఆర్ట్ వర్క్ తో రూపకల్పన చేశానని.ఆ దేవుని కృప దయవల్ల మరిన్ని ఆలయాలను మంచి నైపుణ్యతతో రంగులు అద్దడమే కాక ఆర్ట్ వర్క్ తో కళారూపాలను రంగులతో వేస్తానని అన్నారు.మరొక్కసారి నన్ను ఘనంగా సన్మానించినందుకు ఆలయ చైర్మన్ కు ఆలయ కమిటీ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను

# 9నుంచి అసెంబ్లీ సమావేశాలు

**ప్రజావినికిడి,హైదరాబాద్ :**
ఈ నెల 9 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. అయితే అదే రోజు సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్ర జా పాలన విజయోత్సవాల ముగింపు కార్యక్ర మం ఉండటంతో శాసనసభ సమావేశాలు అదే రోజు నుంచి ప్రారంభించాలా? వద్దా? అనే అంశంపై ఇంకా స్పష్టత లేదని అధికార వర్గాల సమాచారం.
కాగా డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ఇదివరకే రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూత్రప్రాయంగా మీడియా కు వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన అసెంబ్లీ సమావేశం నిర్వహించడంతో సెంటిమెంట్‌గా ఈసారి కూడా అదే రోజు (డిసెంబర్ 9) అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోన్నట్టు సీఎంఓ వర్గాల సమాచారం.ఈ నెల రెండో వారం నుంచి ప్రారంభం కాబో యే అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో కీలక అంశాలపై చర్చ జరుగనున్నది. సంక్రాంతి పం డుగ తర్వాత రైతుల ఖాతాలలో రైతు భరోసా వేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ లోగా



రై తు భరోసాపై విధి విధానాల ఖరారుపై అసెంబ్లీలో చర్చించి ఖరారు చేయనున్నది. అలాగే కులగణన సర్వే నవంబర్ 30 ముగియడంతో ఆ అంశంపై కూడా అసెంబ్లీలో చర్చించి బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది.
హైడ్రాపై ప్రభుత్వం ఇది వరకే ఆర్డినెన్స్ తీసుకరావడంతో దీనిపై కూడా సభలో చర్చించి బిల్లు ఆమోదించే అవకాశం ఉందని తెలిసింది. కొత్త రెవిన్యూ చట్టం (ధరణి స్థానంలో భూమాత) ఆమోదం తదితర ముఖ్యమైన అంశాలు ఈ సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఆదేశించిన కమిషన్ల నుంచి సకాలంలో నివేదికలు వస్తే వాటిపై కూడా సభలో ప్రవేశపెట్టి చర్చించే అవకాశం ఉందని అధికార పార్టీ వర్గాల సమాచారం.

## హీరోయిన్లను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



**ప్రజావినికిడి,హైదరాబాద్ :**
సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న జ్యూవెలరీ వ్యాపారవేత్తను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. వాటాల పేరుతో మోసాలకు పాల్పడిన తృతీయ జ్యూవెలర్స్ అధినేత కాంతి దత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సస్టైన్ కార్ట్ అనే ఒక వ్యాపార సంస్థను ప్రారంభించి దానిలో సెలబ్రిటీల చేత పెట్టుబడులు పెట్టించి మోసగించాడనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. నటుడు సామ్రాట్ రెడ్డి సోదరి సమంత సన్నిహితురాలైన ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి తాను మోసపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు అప్పటి నుండి కాంతి దత్ కోసం గాలిస్తున్నారు. కాంతి దత్ బాధితుల్లో హీరోయిన్ సమంత, కీర్తి సురేశ్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పారెడ్డి, పరిణితి చోప్రా వంటి వాళ్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాంతి దత్ దాదాపు వంద కోట్లకుపైగా మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# కించపరిస్తే సహించం

## మాలలు దోచుకుంటున్నారని30ఏళ్లుగా దుష్ప్రచారం

## రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రజరుగుతోంది - అంబేద్కర్‌ను విమర్శిస్తే ఖబడ్దార్

## వర్గీకరణపై సుప్రీం తీర్పుఆర్టికల్ 341కి వ్యతిరేకం

## పార్లమెంట్‌లో చర్చ జరగాలి : మాలల సింహగర్జన సభలో వక్తల ఉద్ఘాటన




ప్రజావినికిడి,హైదరాబాద్ :
మాలల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ఎంఎల్ఎ వివేక్ వెంకటస్వామి అన్నారు. తమను మాలలు దోచుకుంటున్నారని గత 30 ఏళ్లుగా దుష్ప్రచారం జరుగుతోందని ఇలాంటి ప్రచారానికి ఇక సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం సికిందరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మాలల సింహగర్జన సభలో లక్షలాది మంది మాలల నుద్దేశించి ఆయన ప్రసంగించారు. డా.బిఆర్ అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్‌లు కల్పించి రాజ్యాంగ రక్షణ కల్పిస్తే ఇప్పుడు కేంద్రంలోని ప్రభుత్వం రిజర్వేషన్‌లను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మాలల సింహా గర్జనకు ఎంతో మంది అవహేళన చేశారని, కాని సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చి న మాలలు సభను విజయవంతం వివేక్ అన్నారు.
మాలల సింహా గర్జన సభకు ఇంత జనం హాజరవుతారని ఎవరూ ఊహించలేదని సంతోషం వ్యక్తం చేశారు. మన ఆత్మ గౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. దేశంలో 3 వేల ఏండ్ల నుంచి కుల వివక్ష కొనసాగుతోందని, దళితులకు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక గౌరవం, ఆర్థిక స్వాలంబన కోసం అంబేద్కర్ ఆలోచించారని అన్నారు. కుల వివక్ష చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని, నేడు ఆ రిజర్వేషన్‌లను ఎత్తివేసే కుట్ర జరుగుతోందని అన్నారు. క్రిమిలేయర్ అందులో భాగమేనన్నారు. మాలల బలమేమిటో ఈ సభ ద్వారా నిరూపించుకున్నామన్నారు.
దళిత సమాజం గురించి అంబేద్కర్ ఆలోచించారు. తన తండ్రి కాకా వెంకటస్వామి దళితుల కోసం పోరాటం చేశారు.. అందులో మాల, మాదిగ చూడలేదు. ఇప్పుడు కాకా అడుగు జాడల్లోనే నేను నడుస్తున్నానని అన్నారు. అంబేద్కర్ ను విమర్శిస్తే మాలలు ఊరుకోరు ఖబడ్దార్ అని వార్నింగ్ ఇచ్చారు. మాలలు అంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాలలు తక్కువగా ఉన్నారని ఇన్నాళ్లు భావించారని ఈ సభకు వచ్చిన జనమే అలాంటి వాళ్లకు చెంపచెట్టులాంటిదన్నారు. రాజకీయ పార్టీల్లో మాలల పట్ల చిన్నచూపు ఉందని, అలాంటి రాజకీయ పార్టీలకు చెంపపెట్టు ఈ సింహాగరన సభ అన్నారు. మాలలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన గుర్తింపు ఇవ్వాల్సిందేనని అన్నారు. మంత్రి పదవి కోసం మాలల పోరాటం చేస్తున్నామని కొందరు అంటున్నారు, తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తినని, పదవుల కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. గతంలో కెసిఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తే.. ఎన్నో పదవులు ఇస్తాం అంటూ ఆఫర్ వచ్చాయని అన్నింటినీ తృణపాయంగా విడిచి పెట్టానని చెప్పారు. మాలల కోసం పోరాటం చేస్తోన్న తనపై ఈడీ దాడులు చేసినా వెనక్కి తగ్గలేదని అన్నారు. మీ అందరికి మేము అండగా ఉన్నామని మాలలకు భరోసో కల్పించారు.

### వర్గీకరణ పేరుతో ఐక్యతను దెబ్బ తీసే కుట్ర: ఎంపి మల్లు రవి

ఎస్సి వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కి వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై నే మాలల పోరాటమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు లేకుండా చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రిజర్వేషన్ ఫలాల వల్లే సమాజంలో ఎస్సిలు కొంత ముందుకు వచ్చారని అన్నారు. సమాజంలో కుల వ్యవస్థ మనల్ని ఇంకా వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు ఉండాలని ఆయన కోరారు. మాల, మాదిగ కులాల మధ్య విభేదాలు రాకుండా ఉండాలనే ఈ సభ నిర్వహించామని తెలిపారు.

### మనం గర్జిస్తే ఢిల్లీ ప్రధాని సీటు కదలాలి: పాశ్వాన్

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయంపై మాలలు ఉద్యమిస్తారని తేలిపోయిందని, ఢిల్లీ నుంచి వచ్చిన పాశ్వాన్ అన్నారు. పార్లమెంట్ లో మాలల గురించి చర్చ జరగాలని చెప్పారు. బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీలో కాదు ఢిల్లీలో చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే మోడీ కుర్చీ కదలాలని పాశ్వాన్ నినదించారు. మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదని, దేశంలోనే ఇంత మంది మాలలు ఒకే చోట చేరడం ఇదే మొదటి సారి అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

### మాల జాతిని కాపాడే బాధ్యత మాపై ఉంది: ఎంఎల్ఎ వినోద్

మాలల కోసం తమ కుటుంబం ఎంత కష్టపడుతుందో అందరికీ తెలుసని ఎంఎల్ఎ వినోద్ అన్నారు. అందుకోసమే మాల కులాన్ని కాపాడే బాధ్యత తమపై ఉందని ఆయనన్నారు. ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందని.. ఆ తీర్పును వ్యతిరేకించేందుకు మీరంతా ఇవాళ ఇక్కడికి వచ్చారని అన్నారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు ఎక్కువ దోచుకు తింటున్నారని విమర్శలు చేయడం సరికాదని, మాలలు ఎవరిదేం దోచుకున్నారని ప్రశ్నించారు. మా నాన్న కాకా వెంకటస్వామి కూడా మాలల అభ్యున్నతి కోసం కృషి చేశారని.. ఆయన బాటలోనే మాలల హక్కుల కోసం మేం పోరాడుతామని స్పష్టం చేశారు. కాగా, పరేడ్ గ్రౌండ్స్‌లో తలపెట్టిన మాలల సింహ గర్జన సభకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఏపి, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండి జనం తండోపతండాలుగా తరలిరావడంతో పరేడ్ గ్రౌండ్స్ కిక్కిరిసిపోయింది.

# ప్రారంభోత్సవానికి ముస్తాబైన

# చర్లపల్లి రైల్వే టెర్మినల్




/ హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో కొత్త రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వచ్చేందుకు సిద్ధమైంది. సుమారు రూ.430 కోట్లతో ఎయిర్ పోర్టును తలదన్నేలా అత్యంత ఆధునిక సదుపాయాలతో నగర శివారులోని చర్లపల్లిలో కొత్త రైల్వే టెర్మినల్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. చర్లపల్లి రైల్వే స్టేషన్‌లోని కొత్త శాటిలైట్ టెర్మినల్ త్వరలో ప్రారంభం కానుంది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిని ప్రారంభించనున్నారు. ఈ స్టేషన్ తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వే స్టేషన్‌గా అవతరించబోతోంది. అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది.
ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రెళ్లకు తోడు మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోడీ దీనిని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ ప్రస్తుతం రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు. రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యతో హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్‌లపై తీవ్ర ఒత్తిడి పడుతుండడాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నగర శివారు ప్రాంతమైన చర్లపల్లి స్టేషన్‌ను ఆధునీకికరించి 56 వేల మంది రాకపోకలు చేసే విధంగా ఈ టెర్మినల్‌ను విస్తరించింది. ఈ అధునాతన చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభమైతే శివారు ప్రాంతాల్లోని వేలాది మంది ప్రయాణీకులకు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లకు వెళ్లే అవసరం ఉండదు.
ఎయిర్‌పోర్టును తలదన్నేలా సౌకర్యాలు : చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను రెండతస్తులతో అత్యంత ఆధునిక సదుపాయాలతో నిర్మించారు. ఈ నూతన రైల్వేస్టేషన్‌లో ఇప్పటికే ఉన్న 5 ప్లాట్‌ఫాంలకు అదనంగా 4 కొత్త ప్లాట్‌ఫాంలతో కలుపుకుని మొత్తం 9 ప్లాట్ ఫాంలు అందుబాటులోకి రానున్నాయి. ఎయిర్‌పోర్టును మైమరిపించేలా అద్భుతంగా నిర్మించిన ఈ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో వృద్ధులు, దివ్యాంగులతో పాటు లగేజితో ఉండే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్లాట్‌ఫాంలు చేరుకునేందుకు ఆధునికమైన 9 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు నిర్మించారు. వీటికి తోడు రెండు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మించారు. పురుషులు, మహిళా ప్రయాణీకులకు మౌలిక సదుపాయాలతో ఉండి వేర్వేరు వెయిటింగ్ హాళ్లు, హైక్లాస్ ఏసీ వెయిటింగ్ హాళ్లతో పాటు వీఐపీల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్, 6 బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. కొత్త డిజైన్‌లో ప్రయాణీకుల రాకపోకల కోసం విశాలమైన స్థలం.. ముందువైపు ప్రకాశవంతమైన లైటింగ్, ఉచిత వైఫై సదుపాయం కూడా కల్పించనున్నారు. త్వరలో ప్రారంభం కానున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి సుమారు 30 జతల రైళ్లు రాకపోకలు కొనసాగించనున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి చేరుకునేందుకు సమీపంలోని రహదార్లను విస్తరించాల్సి ఉంది. ఈ ప్రాంతానికి చేరుకునేందుకు వరంగల్ హైవేలో చెంగిచెర్ల రహదారి, కేబుల్ రహదారి, చర్లపల్లి కేంద్ర కారాగార రహదారి, ఎఫ్‌సీఐ రహదారి, రాంపల్లి రహదార్లు ప్రధాన మార్గాలుగా ఉన్నాయి. కాగా ఈ రహదార్లు చిన్నవిగా ఉండటం, వీధి దీపాలు సైతం పలు ప్రాంతాల్లో సక్రమంగా లేకపోవటం, రైల్వే టర్మినల్‌కు రాకపోకలు చేసే వారికి తీవ్ర ఇబ్బందులు కలిగించే అంశాలుగా మారనున్నాయి.
వారికి మాత్రం భారీ ఉపశమనం : చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభమైన అనంతరం ఈ రహదార్లపై మరింత ఒత్తిడి పెరిగి వాహనాల రాకపోకలతో తీవ్రమైన ట్రాఫిక్ నమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ ఇబ్బందులను అధిగమించేందుకు గానూ రహదార్లను విస్తరించటం, ఎక్కడా ప్రమాదాలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ లాంటి ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరో పక్క రైల్వే విభాగం వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి చేరుకొనే విధంగా ఎంఎంటీఎస్ రైళ్లను కూడా అందుబాటులోకి తేవటం ద్వారా రహదార్లపై కొంత ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తంగా నగర శివారుల్లోని ప్రయాణికులకు మాత్రం భారీ ఉపశమనం కలగనుంది.నగరంలో ఉన్న స్టేషన్లకు వచ్చేందుకు ట్రాఫిక్‌లో ఇబ్బందులు తప్పించుకుని ఎంచక్కా చర్లపల్లిలో రైలెక్కి గమ్యస్థానాలు చేరిపోవచ్చు. ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధమవుతున్నారు.

**ఈ రైళ్లకు హాల్టింగ్** :
విజయవాడ %-% సికింద్రాబాద్ %-% విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్, గుంటూరు %-% సికింద్రాబాద్ %-% గుంటూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్ సిర్పూర్ కాగజ్‌నగర్ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ %-% సిర్పూర్ కాగజ్‌నగర్ %-% సికింద్రాబాద్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ %-% సిర్పూర్ కాగజ్‌నగర్ %-% సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, గుంటూరు %-% సికింద్రాబాద్ %-% గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌కు చర్లపల్లి హాల్టింగ్ ఇచ్చారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డులు..

## ఈ నెల 2 నుంచి 28 వరకు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు

## అర్హులైన వారికి సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ




గత ప్రభుత్వ హయాంలో రేషన్‌కార్డులపై వైసీపీ రంగులతో పాటు అప్పటి సీఎం వైఎస్ జగన్ బొమ్మ ముద్రించిన విషయం తెలిసిందే. దాంతో ఇప్పటి కూటమి ప్రభుత్వం పాత రేషన్‌కార్డులలో మార్పులకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులతో పాటు కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇవాళ్టి నుంచి ఈ నెల 28 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులైన వారికి సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తారు. ఇప్పటివాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి బడ్జెట్ కూడా ప్రభుత్వం విడుదల చేసింది.

# ఐసీసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జై షా

## అత్యంత చిన్న వయసులో ఐసీసీ చైర్మన్ గా జై షా

## జై షా వయసు 35 సంవత్సరాలు

## అన్నీ తానై భారత క్రికెట్ ను నడిపిస్తున్న షా



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కార్యదర్శి అయినప్పటికీ, భారత క్రికెట్ దశ దిశ అన్నీ తానై నడిపిస్తున్న జై షా... ఇప్పుడు ఐసీసీ పీఠాన్ని అధిష్ఠించారు. ఐసీసీ నూతన చైర్మన్ గా ఆయన ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. జై షా ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారు.
ప్రస్తుతం జై షా వయసు 35 ఏళ్లు కాగా... ఐసీసీ చైర్మన్ పదవిని చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా ఘనత అందుకున్నారు. అంతేకాదు, ఐసీసీ పీఠం ఎక్కిన ఐదో భారతీయుడు జై షా. ఇప్పటివరకు ఐసీసీలో భారత్ కు ప్రముఖ స్థానం దక్కుతూ వస్తోంది. గతంలో జగ్మోహన్ దాల్మియా (1997-2000), శరద్ పవార్ (2010-12) ఐసీసీ అధ్యక్షులుగా పనిచేయగా... ఎన్ శ్రీనివాసన్ (2014-15), శశాంక్ మనోహర్ (2015-2020) ఐసీసీ చైర్మన్లుగా వ్యవహరించారు.
కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనయుడైన జై షా... 2009లో క్రికెట్ పాలనా వ్యవహారాల్లో తన ప్రస్థానం ప్రారంభించారు. గుజరాత్ క్రికెట్ సంఘం సంయుక్త కార్యదర్శిగా పనిచేసిన షా... అహ్మదాబాద్ లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంను నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. 2019లో బీసీసీఐ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగానూ, ఐసీసీ ఆర్థిక, వాణిజ్య వ్యవహారాల కమిటీ చైర్మన్ గానూ వ్యవహరించారు. కాగా, 2020 నవంబరు నుంచి ఐసీసీ చైర్మన్ గా గ్రెగ్ బార్ క్లే వ్యవహరించారు. ఇప్పుడు బార్ క్లే స్థానంలో జై షా ఐసీసీ పగ్గాలు అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్లో అత్యున్నత పదవిని చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని జై షా తెలిపారు. తనకు మద్దతిచ్చిన ఐసీసీ బోర్డు డైరెక్టర్లకు, సభ్య దేశాల క్రికెట్ బోర్డులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.

# 'క' ఫ్లాప్ అయితే సినిమాలు వదిలేసి వెళ్లేవాడిని



తెలుగు ఇండస్ట్రీలో చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది 'క' చిత్రం. టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మించారు. నయన్ సారిక కథానాయికగా నటించింది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా.. రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చి సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో 'క' ప్రస్తుతం రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమాకు ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ప్రెస్ మీట్‌లో కిరణ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు చాలా హ్యాపీగా ఉంది. థియేటర్‌తో పాటు ఓటీటీలో కూడా మంచి టాక్‌తో ఈ సినిమా నడుస్తుంది అని తెలిపారు. ఈ సినిమా సక్సెస్ కాకపోతే సినిమాలు మానేస్తా అన్నారు. నిజంగానే అదే చేసేవారా? అని రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కిరణ్ సమాధానమిస్తూ.. నేను మాట మీద నిలబడే మనిషిని. ఈ సినిమా ఫ్లాప్ అయ్యి ఉంటే కచ్చితంగా సినిమాలు వదిలేసి వెళ్లేవాడిని అంటూ కిరణ్ చెప్పుకొచ్చాడు.





# నా డ్రెస్సు అమ్ముతున్నాను..

## ధర రూ.3 కోట్ల 66 లక్షలు.. ఉర్ఫీ జావేద్ పోస్ట్..

సాధారణంగా సినీతారల ఉపయోగించిన వస్తువులు, దుస్తులు వేలం వేస్తుంటారు. అయితే వాటిని లక్షల్లో, కోట్లలో కొనుగోలు చేస్తుంటారు. గతంలో నిషా కళ్ల చిన్నది సిల్క్ స్మిత సగం తిన్న ఆపిల్ పండును సైతం వేలం వేశారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ ఉర్ఫీ జావేద్ తన కొత్త డ్రెస్సును అమ్ముతాను అంటూ పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బిగ్ బాస్, సోషల్ మీడియాతోపాటు, పలు టెలివిజన్ షోలలో పాపులారిటీని సొంతం చేసుకున్న ఉర్ఫీ జావేద్.. బోల్డ్ గా కనిపిస్తూ.. కొత్త కొత్త వెరైటీ డ్రెస్సులతో హాట్ హాట్ ఫోటోలతో నెట్టింట రచ్చ చేస్తుంటుంది. అయితే ఈ అమ్మడు క్రేజీ ఫోటోషూట్స్, డ్రెస్సింగ్ పై నిత్యం చాలా మంది విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ ఓ డ్రెస్సు విషయంలో మాత్రం ఈ బ్యూటీ పై ప్రశంసలు కురిపించారు. అదే బ్లాక్ అండ్ గ్రీన్ బట్టర్ ఫ్లై డ్రెస్. బ్లాక్ కలర్ లాంగ్ ఫ్రాక్ టైప్ డ్రెస్ ను వేసుకుని ఉర్ఫీ గతంలో ఫోటోస్ దిగిన సంగతి తెలిసిందే. ఆ డ్రెస్ పై పువ్వులు, ఆకులతోపాటు బట్టర్ ఫ్లైస్ కనిపిస్తూ చూడదానికి ఎంతో అందంగా కనిపించింది. ఇప్పుడు అదే డ్రెస్సును అమ్ముతున్నట్లు ప్రకటించింది ఉర్ఫీ. ఆ డ్రెస్ ధర కేవలం రూ.3 కోట్ల 66 లక్షల 99 వేలు మాత్రమే. ఎవరికైనా ఇంట్రెస్ట్ ఉంటే నాకు మెసేజ్ చేయండి అంటూ పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఉర్ఫీ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. అయితే ఉర్ఫీ పెట్టిన పోస్ట్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒక్క డ్రెస్ ఏకంగా రూ.3 కోట్లకు పైన ధర ఉంటుందా ? అంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇక ఈ విషయంలో మాత్రం కొందరు ఉర్ఫీని ట్రోల్ చేస్తున్నారు. అయితే ఉర్ఫీ మాత్రం తన డ్రెస్ అమ్మడానికి గల రీజన్ మాత్రం వెల్లడించలేదు.

# బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నా..

## పెళ్లి గురించి ఐశ్వర కీలక వ్యాఖ్యలు

మలయాళ ఇండస్ట్రీ ద్వారా వెండి తెరకు ఎంట్రీ ఇచ్చింది అందాల తార ఐశ్వర్య లక్ష్మీ. ఆ తర్వాత గాడ్సే చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ చిన్నది పొన్నియన్ సెల్వన్ ద్వారా పాన్ ఇండియా స్థాయిలో నటిగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు సంపాదించుకుంటున్న ఈ చిన్నది తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మాట్లాడుతూ.. మొదటి తాను డాక్టర్ అవ్వాలనుకున్నాని, ఎంబీబీఎస్ చదవడానికి కొచ్చి వెళ్లాలనని, కానీ అనుకోకుండా యాక్టర్ అయ్యానని చెప్పుకొచ్చింది. ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ రిజల్ట్ రావడానికి రెండు రోజుల ముందు, హీరోయిన్ కోసం ఓ పేపర్‌లో ప్రకటన చూశాను. నా ఫోటోను ఆ చిరునామాకు పంపాను. అలా మొదటి అవకాశం వచ్చిందని ఐశ్వర్య తెలిపింది. ఇక క్రికెటర్ యువరాజ్ సింగ్ తన మొదటి క్రష్ అని తెలిపిన ఐశ్వర్య.. టీనేజ్‌లో యువరాజ్ అంటే చాలా ఇష్టపడేదానని, ఆ తర్వాత క్రికెట్ చూసే సమయం లేదని తెలిపింది. సినిమాల్లో అభిషేక్ బచ్చన్, విజయ్ దళపతి అంటే ఇష్టమని చెప్పుకొచ్చింది. ఇక పెళ్లి గురించి తన అభిప్రాయాన్ని తెలిపిన ఐశ్వర్య.. జీవితంలో ఎప్పటికీ పెండ్లి చేసుకోనని తేల్చి చెప్పేసింది. తాను ఈ నిర్ణయాన్ని ఎంతో ఆలోచించి తీసుకున్నానని తెలిపింది. అయితే ఒకప్పుడు.. గురువాయూర్ గుడిలో జరిగే పెళ్లిళ్లు చూసి తనకు కూడా పెళ్లి చేసుకోవాలని అనిపించిందంటా. ఇందులో భాగంగాన గతంలో తన ప్రొఫైల్ ఓ మ్యాట్రిమోనీలో కూడా పెట్టానని తెలిపింది. అయితే ఇప్పుడు తనకు తెలిసిన చాలామందిలో ఒకటి రెండు జంటలు తప్పితే అందరూ రాజీపడి బతుకుతున్నారని ఐశ్వర్య చెప్పుకొచ్చింది. చాలా మంది వివాహం వల్ల వ్యక్తిగతంగా ఎదగలేకపోతున్నారని, వివాహంపై తన అభిప్రాయం మారిందన్న ఐశ్వర్య, అందుకే నేను ఎప్పటికీ చేసుకోకూడదని నిర్ణయించుకున్నాని తేల్చి చెప్పింది. మరి ఐశ్వర్య ఇదే మాటపై ఉంటుందా.? పెళ్లి గురించి తన అభిప్రాయాన్ని మార్చుకుంటుందా చూడాలి.





# మరో సినిమాతో వస్తోన్న ధృవ సర్జా..

## కోర ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

కన్నడలో సూపర్ ఫాలోయింగ్ ఉన్న యాక్టర్లలో ఒకడు ధృవ సర్జా ఇటీవలే మార్టిన్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా మరో సినిమాతో అందరినీ పలుకరించేందుకు రెడీ అవుతున్నాడు. అయితే ఈ సారి మాత్రం హీరోగా కాకుండా నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నాడు. ధృవ సర్జా సమర్పిస్తున్న తాజా ప్రాజెక్ట్ కోర. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీలో సునామీ కిట్టి, చరిష్మా, పి మూర్తి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. హీరో ముఖంపై గాట్లతో సీరియస్‌గా కనిపిస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఒరటా శ్రీ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ మరియు రత్నమ్మ మూవీస్ పతాకాలపై డాక్టర్ ఎబి నందిని, ఎఎన్ బాలాజీ, పి మూర్తి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ఎంకే మాత, మునిరాజు, నీనాసం అశ్వత్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613